01 page 19_01 page 19.qxd 18-03-2026 PM 11:05 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
19 మార్చి 2026 గురువారం పేజీలు 4

## బనగానపల్లెలో.. దివ్యాంగా శక్తి పథకం ప్రారంభం

- దివ్యాంగులతో కలిసి ఉచిత బస్సులో మంత్రి బీసీ ప్రయాణం
- సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబాటు



**బనగానపల్లె, మార్చి 18 ప్రభాతవార్త:** పట్టణంలోని స్థానిక బస్ స్టాండ్‌లో బుధవారం "దివ్యాంగా శక్తి పథకంను రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. వారికి స్వయం సమృద్ధి కల్పించేందుకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. దివ్యాంగా శక్తి పథకం ద్వారా దివ్యాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా వారి దైనందిన



జీవన విధానం మరింత సులభతరం అవుతుందని అన్నారు. పథకం ప్రారంభం అనంతరం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దివ్యాంగులతో కలిసి ఉచిత బస్సులో ప్రయాణించి, వారి సమస్యలు, అవసరాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నవ యుగానికి నాంది..ఉగాది..!

తెలుగు వాకిట.. ఉగాది ముచ్చట..
తెలుగు వారి తొలి పండుగ.. ఉగాది..
తెలుగు ముంగిట వసంతం.. ఇంటిల్లపాటి సంతసం..
నేడు శ్రీ పరాభవ నామ సంవత్సరం.. తెలుగు వత్సరం..

• వివరాలు 2లో



"ముంగిట్లో అందంగా తీర్చిదిద్దిన రంగవల్లులు..ఉదయాన్నే చిన్నారులకు నలుగుపెట్టి అమ్మ చేయించే తలంటు స్నానాలు.. షడ్రుచుల సమ్మేళనంతో ప్రపంచంలో తెలుగు వారికే సొంతం అనిపించేలా తయారు చేసే పచ్చడి.. పంచాంగ పఠనం, ప్రకృతి రమణీయతను పద్య, గద్య కవితల ద్వారా హృద్యంగా వర్ణించే కవి సమ్మేళనాలు అన్నీ అచ్చ తెలుగు పండుగ సొంతం.. అదే ఉగాది పర్వదినం..

కోసిగి, ప్రభాతవార్త

ప్రతి సంవత్సరం చైత్ర శుక్ల పాడ్యమిని ఉగాది పండుగగా యావత్ తెలుగు వారు అంటే తెలుగు ఇరు రాష్ట్రాలు జరుపుకోవటం ఆనవాయితీ. గురువారం నుండి శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రారంభమవుతుంది".. "ఉగాది అనేది హిందూ చాంద్రమాన క్యాలెండర్ (పంచాంగం అని కూడా పిలుస్తారు) ప్రకారం కొత్త సంవత్సరం మొదటి రోజు జరుపుకునే పండుగ.. ముఖ్యంగా దేశంలోని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, గోవా రాష్ట్రాల్లో ఈ పండుగను జరుపుకుంటారు. హిందూ క్యాలెండర్ నెల చైత్రం మొదటి రోజు సాధారణంగా మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో వస్తుంది.. 2026లో ఉగాది మార్చి 19వ తేది గురువారం వచ్చింది.. అదే రోజును మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, అలాగే దాద్రా, డయ్యూలలోని హిందువులు కొత్త సంవత్సరాన్ని జరుపుకోవడానికి గుడిపడ్వా అనే పండుగలో జరుపుకుంటారు"..

**ఉగాది అంటే ఏమిటీ:**

తెలుగు వారి తొలి పండుగ ఉగాది. ఈ పండుగకు ఎంతో ప్రాశ్యస్త్యం ఉంది. 'ఉగస్య ఆది: ఉగాది' అని శాస్త్రం చెబుతుంది. యుగం ప్రారంభమైన మొదటిరోజు కనుక ఈ రోజును ఉగాది అని పేర్కొనటం జరిగింది.

## మల్లన్న చెంత అంబరాన్నంటుతున్న..

# కన్నడిగుల.. సంబరాలు..!

- పుష్పాంలంకరణతో మురిసిన ప్రభోత్సవం
- నందివాహనంపై పార్వతి పరమేశ్వరులు
- మహాసరస్వతి అలంకారంలో అమ్మవారు
- వీరాచార్యుల విన్యాసాలతో కదంతొక్కిన కన్నడిగులు

2లో





**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి18, ప్రభాతవార్త :** కన్నడిగులు ఎంతో ఇష్టంగా భావించి తమ ఇంటి ఆడపడుచుకు సారె వెంటబెట్టుకొని వచ్చి ఐదు రోజులపాటు వేడుకలు చేసుకోని పుట్టింటి సారె కట్టబెట్టిపోతారు కన్న డిగులు. ఆ శ్రీశైల మల్లయ్యను తమ అల్లుడిగా భావించి తమ ఇంటి జాతరల వందలాది కిలోమీటర్లను కాలిబాటన వచ్చి ఆ శ్రీశైల మల్లయ్యను శ్రీభ్రమరాంబాదేవిని మనసారా వేడుకోని ఎటికి ఏడాది తమ మ్రొక్కులను చెలి ్లంచుకుంటూ కన్నడిగులు శ్రీగిరిక్షేత్రంలో మురిసిపోతుంటారు. శ్రీశైలక్షేత్రం అంతా కన్నడిగులతో జన సంద్రమౌవుతుంది. ఎక్కడ చూసిన మల్లయ్య నామస్మరణంతో పరవశించి పోతుంది. ఉగాది మహోత్సవముల సందర్భంగా మూడవ రోజైన బుధ వారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు ప్రత్యేక



## జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు

: మంత్రి టీజీ భరత్



**కర్నూలు, హాస్పిటల్ మార్చి 18 ప్రభాతవార్త :** రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ జిల్లా ప్రజలకు ఉగాది మరియు రంజాన్ పండుగల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర, జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని, విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు. సమృద్ధిగా వానలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులకు మేలు జరగాలని, అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జీవించాలని కోరారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండి, పల్లెల్లో మరియు పట్టణాల్లో ప్రతి ఇల్లు ఆనందంతో కళకళలాడాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. రంజాన్ పండుగ శుభాకాంక్షలు రంజాన్ పండుగ మానవాళికి శాంతి, సామరస్యం, సుహృద్భావం, సమానత్వం, కరుణ, దాతృత్వం వంటి విలువలను బోధించే పవిత్ర పండుగ అని మంత్రి తెలిపారు. పవిత్ర ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరులు పాటించే ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరిమణులందరూ రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని, అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని మంత్రి ఆకాంక్షించారు.

## ప్రత్యేక అధికారిగా బాధ్యతలు



**కర్నూలు మున్సిపల్, మార్చి 18, ప్రభాతవార్తః** నందికోట్కూరు పురపాలక సంఘానికి ప్రత్యేక అధికారిగా కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ బాధ్యతలు చేపట్టారు. బుధవారం కర్నూలు క్యాంపు కార్యాలయంలో సి ఆర్ దస్త్రంలో ఆయన సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ప్రత్యేక అధికారి విశ్వనాథ్ మాట్లాడుతూ పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నందికోట్కూరు మున్సిపల్ కమిషనర్ జె వెంకటరమణారెడ్డి, ఏఈ దినేష్ పట్టణ స్థితిగతులు వివరించి కొనసాగుతన్న పనులపై నివేదిక సమర్పించారు. పట్టణ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు.

## మండలంలో భారీగా.. వడగండ్ల వర్షం.

- భయాందోళనకు గురైన ప్రజలు



**మంత్రాలయం, మార్చి 18, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం వడగండ్ల వర్షం కురిసింది. ప్రధానంగా మండలంలోని కల్లుదేవకుంట, సూగూరు, మాధవరం, రచ్చుమర్రి తదితర గ్రామాల్లో ఈ వర్షం కురిసింది. సుమారు గంటపాటు కురిసిన ఈ వడగండ్ల వానకు ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఉరుములు, మెరుపుల వర్షానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎన్నడూ లేనంత పెద్ద సైజులో వడగండ్లు పడడంతో ప్రజలు, రైతులు భయపడ్డారు.

## దివ్యాంగ శక్తి.. పథకంతో దివ్యాంగులకు మరింత లబ్ధి

ఉచిత బస్సును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ



**కర్నూలు, హాస్పిటల్ మార్చి18 ప్రభాతవార్త:** దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న "దివ్యాంగ శక్తి" పథకం ద్వారా వారికి మరింత ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ సిరి తెలిపారు. కర్నూలు కొత్త బస్ స్టాండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనంద దాయక మని పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 30,150 మంది దివ్యాంగులకు ప్రతి నెల రూ.18.66 కోట్లు పెన్షన్ రూపంలో అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 76 ల్యాప్‌టాప్‌లు, 65 టచ్ ఫోన్లు, 40 ట్రైసైకిళ్లు, 142 వీల్‌చైర్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే మరో 70 మోటరైజ్డ్ ట్రైసైకిళ్లు అందజేయనున్నట్లు చెప్పారు. దివ్యాంగుల కోసం ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా 40 శాతం పైగా దివ్యాంగత కలిగిన వారికి పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడిందని చెప్పారు. అవసరమైతే సహాయకులకు 50 రాయితీ కూడా ఉంటుందని తెలిపారు. డిజిటల్ పాస్‌లు కూడా అందుబాటులో ఉండనున్నాయని, ప్రయాణ సమయంలో ఒరిజినల్ పాస్ తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. అక్షరాంధ్ర" కార్యక్రమం ద్వారా మహిళల్లో అక్షరాస్యత పెంపుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం గొప్ప ముందడుగని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. టి.డి.పి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ, దివ్యాంగులను "విభిన్న ప్రతిభావంతులు"గా గౌరవిస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పెన్షన్ పెంపు, ఉచిత బస్సు సౌకర్యం వంటి చర్యలు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని తెలిపారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ బస్సులో ప్రయాణించి టికెట్లను పంపిణీ చేసి, కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు.

# పండగ పూట..పస్తులేనా..!



**కర్నూలు మార్చి 16 ప్రభాతవార్త ప్రతినిధి ;** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ , కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించడంతో వివిధ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు , అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు నెలసరి జీతాలు అందక పండగ పూట పస్తులుండాల్సిన పరిస్థితి దాపురించింది. నెలల తరబడి జీతాలు అందక సతమతమవుతుంటే తెలుగు సంవత్సరాది ఉగాది పండగను సంతోషంగా జరుపుకుందామంటే జీతాలందక ఉగాది సంబరం ఆవిరైపోయింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల కుటుంబాలు ఉగాది పండుగకు దూరమవ్వాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ , ఆశా వర్కర్లు, ఆంగవాడీలు హెల్పర్లు తో పాటు వివిధ శాఖలలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేసే ప్రతి ఒక్కరి దీన పరిస్థితి ఇది.కష్ట కాలంలో తక్కువ జీతానికి ఎక్కువ పని చేసే కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల పాలకులు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారు .

## పొరపాట్లు లేకుండా.. ఓటర్ల మ్యాపింగ్

: త్రాగునీటి సమస్యలపై వేగవంతమైన చర్యలు
: డోర్‌టుడోర్ చెత్త సేకరణ 100 అమలు చేయాలి

**కర్నూలు, మార్చి 18, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు ఉండకూడదని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి స్పష్టం చేశారు. ఈ మేరకు డిపిఓ భాస్కర్‌తో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని 484 గ్రామ పంచాయతీలలో ఓటర్ల మ్యాపింగ్ పూర్తిగా కచ్చితంగా జరిగిందా లేదా అనే అంశాన్ని సవివరంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి వార్డుకు సంబంధించిన మ్యాపింగ్ సరిగ్గా జరిగిందో లేదో నిర్ధారించుకోవాలని, అవసరమైతే రాండమ్‌గా తనిఖీలు కూడా నిర్వహిస్తానని హెచ్చరించారు. ఎక్కడైనా తప్పులు బయటపడితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. త్రాగునీటి సమస్యల నివారణకు బోర్‌వెల్స్ డీపెనింగ్, ఫ్లషింగ్, లీకేజీల మరమ్మతులు, పైప్‌లైన్ రిపేర్లు చేపట్టినట్లు తెలిపారు. ఇంకా ఎక్కడైనా మరమ్మతులు అవసరమైతే వెంటనే వివరాలు సమర్పించాలని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ఎక్కడా నీటి




కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పత్రికల్లో త్రాగునీటి సమస్యలపై ప్రతికూల వార్తలు వెలువడితే సంబంధిత పంచాయతీ సెక్రటరీలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశుభ్రత అంశంలో డోర్‌టు డోర్ చెత్త సేకరణ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని గుర్తించారు. ఈ ప్రక్రియను 100 శాతం అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ల మరమ్మతులు అవసరమైతే వెంటనే పూర్తి చేయాలని, తడి చెత్తను తప్పనిసరిగా కంపోస్ట్‌గా మార్చాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డిపిఓ భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మా కార్యకర్తలపై ఇబ్బంది పెట్టిన వారిపై.. భరతం పడతాం

: మాజీ మంత్రి బుగ్గన

**డోన్ మార్చి 18 ప్రభాతవార్త :** డోన్ నియోజవర్గంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఇబ్బందులకు గురిచేసిన వారిపై రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి మరో ఎంతో కాలం లేదని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చైర్మన్ కౌన్సిలర్ల ఆత్మీయ సమావేశానికి బుధవారం ముఖ్యఅతిథిగా



హాజరై ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలు పాటు మేము అందరం అభివృద్ధి కోసమే పాటు పడ్డామని కానీ ఎప్పుడు కూడా అరాచకాలు అక్రమాలకు వెళ్లలేదని పేర్కొన్నారు కేవలం నియోజకవర్గం అభివృద్ధిపైనే దృష్టి సారించామన్నారు డోన్ నియోజకవర్గం ను రూప్ రేకుల మార్చి ఎంతో సుందర వందంగా తీర్చిదిద్దిన ఘనత మాకే దక్కుతుందని పేర్కొన్నారు ఆత్మీయ సమాజంలో చైర్మన్ సప్తశైల రాజేష్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## వేధింపులు తాళలేక.. యువతి ఆత్మహత్య



**ఆదోని క్రైమ్ మార్చి 18 18 ప్రభాతవార్త :** ఆదోని మండలం పరిధిలో చాగి గ్రామానికి చెందిన ప్రమీల (24) అనే యువతి మంగళవారం తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆదోని పట్టణంలోని ఒక మెడికల్ షాపులో పనిచేస్తున్న ఆమెపై, చిగిలి గ్రామానికి చెందిన రవి అనే యువకుడు పని చేసే చోటనే భౌతిక దాడికి దిగి, కులం పేరుతో దుర్భాషలాడాడు అవమానాన్ని తట్టుకోలేక మనస్తాపానికి గురైన ప్రమీల, తన స్వగ్రామానికి వెళ్లి ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుంది. తోటి ఉద్యోగి సమాచారంతో విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రవి వేధింపుల వల్లే తమ కుమార్తె చనిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదోని ఇన్చార్జ్ డీఎస్పీ వెంకట రామయ్య ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పిఓఏ కేసు నమోదు చేసి, నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

# నవ యుగానికి నాంది..ఉగాది..!

**(మొదటి పేజీ తరువాయి ) :** యుగం అంటే రెండు లేక జంట అని అర్థం. ఉత్తరాయనం, దక్షిణాయనం అనే రెండు ఆయనాలతో కూడిన సంవత్సరానికి ప్రారంభం కనుక దీన్ని యుగాది అని పిలుస్తారని వేద పండితులు చెబుతున్నారు. వేదాలను హరించిన సోమకుడనే రాక్షసుడిని మత్స్యావతారంలో శ్రీమహావిష్ణువు వధించి నాలుగు వేదాలను బ్రహ్మదేవునికి అప్పగించిన శుభదినం ఉగాది అని పురాణ ప్రతీతి. ఆ రోజునే అంటే చైత్ర శుద్ధ పాడ్యమి నాడే బ్రహ్మ సృష్టిని ప్రారంభించాడని కూడా చెబుతారు. అదే విధంగా మహావీరుడైన శాలివాహన చక్రవర్తి చైత్ర శుద్ధ పాడ్యమి నాడే పట్టాభిషిక్తుడైనాడని, అప్పటి నుంచే ప్రస్తుతమున్న శాలివాహన శకం ప్రారంభమయిందని చారిత్రక వృత్తాంతం..ఉగాది హిందూ నూతన సంవత్సర ప్రారంభాన్ని సూచిస్తుంది.. యుగాది లేదా ఉగాది అనే పదాలు యుగ అనే సంస్కృత పదాల నుండి ఉద్భవిం చాయి.. ఇది కొత్త యుగం ప్రారంభం అని సూచిస్తుంది.. సాధారణంగా గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం మార్చి చివరిలో లేదా ఏప్రిల్ ప్రారంభంలో వచ్చే ఈ రోజు హిందువులకు చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంది.. మహారాష్ట్రలో గుడి పడ్వా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో ఉగాది వంటి విభిన్న పేర్లతో జరుపుకుంటారు..ఇది అనాదిగా వస్తున్న సంప్రదాయం..ముగ్గులు లేదారంగోలీ వంటిరంగురంగుల నేల నమూనాలను సృష్టించడం, తోరణం అని పిలవబడే మామిడి ఆకులతో తలుపులు అలంకరించడం, బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం, దాన ధర్మాలువేయడం నానామాసాలు ఉత్సవాలు చేయడం, పచ్చడి అనే ప్రత్యేక వంటకాన్ని తయారు చేయడం దానిని పంచుకోవడం వంటి సంప్రదాయాలు ఈరోజునఉన్నాయి.. ఆరు రుచుల మిశ్రమంతో పచ్చడి, తెలుగు,కన్నడ హిందూ ఆచారాలప్రకారం రాబోయే సంవత్సరంలో జీవితంలోని అన్నిఅంశాలను స్వీకరించడాన్ని సూచిస్తుంది.. **ఉగాది పండుగ పూర్తి రూపం:-** ఉగాది అనే పదం రెండు పదాల కలయిక.. యుగం అనగా వయస్సు, ఆది అనగా ప్రారంభం ఒక శుభ సందర్భం.. ఈ రోజు చాలా వైభవంగా ఉత్సాహంతో ఈ పండుగను జరుపుకుంటారు.. సమాజంలోని ప్రతి రంగానికి చెందిన ప్రజలు కొత్త బట్టలు ధరించి రుచికరమైన వంటకాలను తింటూ రోజును ఆనందిస్తారు.. ప్రజలు తమ ఇళ్లను శుభ్రపరిచి, రంగోలీలతో అలంకరిస్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఆలయాల్లో పూజలు చేస్తారు.. రంగుల బియ్యం లేదా పూల రేకులతో వివిధ నమూనాలను రూపొందించడం ద్వారా అంతస్తులను అలంకరించే సంప్రదాయ మార్గం ఇది..హిందూ పురాణాల ప్రకారం, ఈ రోజున బ్రహ్మ దేవుడు విశ్వాన్ని సృష్టించాడు.. తరువాత బ్రహ్మ రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలను సృష్టించాడు.. కావున ఉగాది విశ్వం యొక్క సృష్టి.. ఇది మొదటి రోజు అని నమ్ముతారు.. **ప్రకృతిలో మార్పులకు శ్రీకారం:-** ఉగాది పండుగ ఆటు ప్రకృతి పరంగాను ఎంతో విశిష్టమైనది. ఇప్పటి వరకు ఆకులు రాలి మోడువారిన చెట్లు ఈ రోజు నుంచి చిగురు తొడిగి ప్రకృతి పచ్చదనాన్ని అలుముకుంటుంది. ఈ చైత్ర శుద్ధ పాడ్యమి నుంచే వసంత రుతువు ప్రారంభమవుతుంది. ఈ వసంత కాలంలోనే చిగురించిన చెట్లపై నుంచి కోయిల గానానికి మంత్ర ముగ్ధులు కానివారెవ్వరుంటారు. ఎన్నో విధాలుగా ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఉగాది పండుగను వేడుకగా జరుపుకోవడానికి నేడు ప్రజలు సంసిద్ధమయ్యారు..

## ప్రజలు సుఖసంతోషాలతో ఉగాది జరుపుకోండి

**– ప్రధాన అర్చకులు వారణాసి గోపిశర్మ**



**రుద్రవరం, మార్చి 18, ప్రభాతవార్త:** నేడు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు సుఖసంతోషాలతో, పిల్లాపాపలతో పండుగను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని శ్రీవాసాపుర వెంకటేశ్వరస్వామి ప్రధాన అర్చకులు వారనాసి గోపిశర్మ కోరారు. ఆయన మాట్లాడుతూ యావత్ భాగవత భక్తులకు తెలియజేయడమే మనగా ముందుగా ప్రజలందరికి శ్రీపరాభవనామ సంవత ్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈఉగాది పండుగ నుంచి భక్తులందరు, ప్రజలందరు దేశమంతా కూడ పాడి పంటలు, సిరిసంపదలు,ఆయురారోగ్యాలతో వర్థిల్లా లని కోరుకుంటు న్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం శ్రీవాసాపుర వేంకటేశ్వరస్వామి పంచాగలపఠన శ్రవణ కార్యక్రమం కలదు కావున యావత్ భక్తాదులందరు పాల్గొని కలియుగ దైవమైన వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని పంచాగశ్రవణంకు వచ్చిన భక్తులకు అల్పాహార ప్రసాదం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఉగాది, రంజాన్ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి



**గోనెగండ్ల, మార్చి 18, ప్రభాతవార్త :** ఉగాది,రంజాన్ పండుగలు ఒక్కరోజు వ్యతాసంతో ప్రజలు జరుపుకుంటున్నారని అ ందుకుగాను హిందు,ముస్లీంలు కులమాతాలకు అతీతంగా పండుగలను భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని గోనెగండ్ల సీఐ చంద్రబాబు కోరారు.గురువారం ఉగాది వేడుకలు జరుపుతుండటం సాయంత్రం ప్రభోత్సవ ం నిర్వహిస్తుండటంతో ప్రభోత్సవంకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అసాంఘిక కార్యక్రమాలు జరిపే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.రెండు పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

## ఇమామ్,మౌజన్లకు 45 కోట్లు విడుదల చేయడం హర్షణీయం-టీడీపీ మైనార్టీ నాయకులు



**గోనెగండ్ల, మార్చి 18, ప్రభాతవార్త :** ముస్లీంల అభివృద్ధి,సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని గోనెగండ్ల టీడీపీ మైనార్టీ నాయకులు నూరఅహ్మద్,కొత్తింటి ఫకృద్దిన్ లు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇమామ్, మౌజన్లకు రూ.45కోట్లు విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని మైనార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఇమాములకు రూ.5వేలు, మౌజన్లకు రూ.10వేలు చోప్పున గౌరవ వేతనం ఆరు నెలల బకాయిలు ఒకేసారి జమ చేయడం ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.ముస్లీంల సంక్షేమానికి కూటమీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఇప్పటి వరకు ఇమామ్,మౌజన్లకు కూటమీ ప్రభుత్వం ఇచ్చి హామీ నేరవేర్చిందని అన్నారు.మరోపక్క హజ్ యాత్రకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు.నిధులు విడుదల చేయడం పట్ల సీఎం చంద్రబాబుకు స్థానిక ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్‌లకు ముస్లీంలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముస్లీం సోదరులు ఆయురారోగ్యాలతో జీవించాలి



**మంత్రాలయం, మార్చి 18, ప్రభాతవార్త;** ముస్లీం సోదరులందరూ ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో జీవించాలని టీడీపీ దివంగత నేత వగరూరు రామిరెడ్డి తనయులు పవన్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని వగరూరు గ్రామ ముస్లిం సోదరులకు టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుదేవకుంట సొసైటీ చైర్మన్ రాఘమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా గ్రామంలో సుమారు 500 మంది ముస్లీం సోదరులకు ఈ పండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముస్లీంల ఐక్యతకు మారుపేరుగా ఉంటారని తెలియజేశారు. టీడీపీ నాయకులు గోపాల్, లింగప్ప, మల్లేష్, పెద్ద వీరేష్, చిన్న వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు సహాయ సహకారాలు అందిస్తా..!

**– జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి హనుమన్న**



**మంత్రాలయం, మార్చి 18, ప్రభాతవార్త;** దళిత క్రైస్తవులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మార్టిన్ హనుమన్న అన్నారు. బుధవారం మంత్రాలయం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో తన స్వగృహంలో ఆదోని మండలం పెద్దతుంబలం గ్రామంలో నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి పాస్టర్ హెజ్కేల్‌కు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు హనుమన్నకు శాలువా కప్పి సన్మానించారు.

## దుర్వేసి గ్రామంలో ఉచిత పశు వైద్యశిబిరం



**గడివేముల, మార్చి 18, ప్రభాతవార్త;** మండలంలోని దుర్వేసి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని పాణ్యం మార్కెట్‌యార్డు చైర్మన్ అంగజాల గీత, అంగజాల కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సూచన మేరకు ఉచిత పశువైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాణ్యం వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ రెహమాన్, డైరెక్టర్ కరుణ, పశువైద్యశఖ డాక్టర్ ఏడీ కమలాకర్, డాక్టర్ మల్లేశ్వరి, డాక్టర్ పావని, గడిగరేవుల డాక్టర్ గౌసియాబేగం, గోరుకల్లు జేవీఓ విజయసారథి సిబ్బందితో కలిసి పశువులకు ఉచిత మందులు అందించారు. పశువుల యజమానులు పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. పశువులకు చిన్న జ్వరం వచ్చినా వెంటనే పశువైద్యాధికారులను సంప్రదించి చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. గాలికుంటు తదితర వ్యాధుల నివారణకై టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. వైస్ సర్పంచ్ పోతిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఎల్లంపల్లి బూసిరెడ్డి, రైతులు, పశువుల పెంపకందారులు పాల్గొన్నారు.

## మూల పెద్దమ్మ తల్లి జాతరకు ఏర్పాట్లు పూర్తి

**: భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం : ఈఓ హనుమంతరావు, ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి**



**గడివేముల, మార్చి 18, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన భక్తుల పాలిట కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా విరాజిల్లుతున్న శ్రీ మూల పెద్దమ్మ అమ్మవారి జాతరకు ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. భక్తితో నమ్మి కొలిచేవారికి కొంగుబంగారంగా నిలుస్తున్న మూల పెద్దమ్మ అమ్మవారు భక్తాదులచే పూజలు అందుకుంటూ భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా పెద్దమ్మ, చిన్నమ్మ అమ్మవార్లు విరాజిల్లుతున్నారు. ఉగాది పండగ మరుసటి రోజు నుంచి శ్రీ మూల పెద్దమ్మ అమ్మవారి జాతర ప్రారంభమవుతుందని ఆలయ ఈఓ టి.హనుమంతరావు, ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి తెలిపారు. జాతర మహోత్సవాల్లో భాగంగా 20వ తేదీన అమ్మవారికి ఆకుపూజ, కుంకుమార్చన, సాయంత్రం ఘటానికి పోవుట, అమ్మవారికి బోనాలు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో జాతర ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 21వ తేదీన అమ్మవారికి ఆకుపూజలు, కుంకుమార్చన పూజలు చేసుకునేందుకు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే ఈనెల 20వ తేదీన రాత్రి సినీ ఆర్కెస్ట్రా, 21వ తేదీన తాడులాగు పోటీలు, గుండు, బైకు స్లో పందెం పోటీలు, బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జాతర సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఐ నాగార్జునరెడ్డి తెలిపారు.



## దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

**– దేవనకొండలో దివ్యాంగశక్తి పథకాన్ని ప్రారంభించిన టీడీపీ నేతలు**



**దేవనకొండ, మార్చి 18, ప్రభాతవార్త;** ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మండలకేంద్రమైన దేవనకొండలోని బస్టాండులో దివ్యాంగశక్తి పథకాన్ని టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్, మాజీ ఎంపీపీ రమచంద్రనాయుడు, సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, మల్లికార్జునగౌడ్, గిడ్డయ్యగౌడ్‌ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. దేవనకొండ-పత్తికొండ-కర్నూలు ప్రధాన రహదారిలోని దేవనకొండ బస్టాండులో దివ్యాంగులు బస్సు టికెట్ తీసుకుని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు టికెట్ కొట్టి దివ్యాంగులకు అందించారు. వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఎంతో ఉన్నత ఆశయంతో పథకాన్ని ప్రవేశపెట్టాడన్నారు. దివ్యాంగులు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. 40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు పథకం వర్తిస్తుందన్నారు. దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీ ఉంటుందన్నారు. దివ్యాంగ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులు, సహాయకులకు లబ్ధి చేకూరుతుందన్నారు. నాయకులు ఆకుల వీరేష్, వెలమకూరు భాస్కర్, రాజగోపాల్‌గౌడ్, గోవింద్‌గౌడ్, రాజాసాహెబ్, కాకర్ల శాంతకుమార్, జనసేన నాయకులు కె.ఉచ్చీరప్ప, రాముడు, చాంద్‌బాషా, దేవనకొండ మండలంలోని దివ్యాంగులు అందరూ పాల్గొని కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు



**దేవనకొండ, మార్చి 18, ప్రభాతవార్త;** ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 29వ తేదీ వరకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారులు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ అనిలా తెలిపారు. బుధవారం మండలంలోని మాచాపురం, దేవనకొండ, బైరవాణికుంట, నల్లచెలిమల, గుండ్లకొండ తదితర గ్రామాల్లోని పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి టీకా వేసుకోవడం వల్ల వ్యాధిని ముందుగానే అరికట్టవచ్చన్నారు. పశువుల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి అవినీతిపై అధికారుల విచారణ



**క్రిష్ణగిరి, మార్చి 18, ప్రభాతవార్త :** మండలంలోని 16 గ్రామపంచాయితీలలో జరిగిన అభివృద్ధి పనులు, మహాత్మగాంది జాతీయ ఉపాది పనులపై బుధవారం జిల్లా అధికారులు పి.డి మాదవీలత, అంబుడ్‌మెన్ సురేంద్ర, డి.వి.ఓ ఫహానాబేగం, ఏ.పి.డి లక్ష్మణ్,యం.పి.డి.ఓ మెహన్ కుమార్ సమక్షంలో విచారణ నిర్వహించారు.2024,2025 సంవత్సరం జరిగిన పనులపై 9కోట్ల 39లక్షలు మెటీరియల్ ఒక కోటి 74లక్షలు పనులపై గ్రామాల్లో సామా జిక తనిఖీ బృందం సభ్యు లు విచారణ చేపట్టారు.దీని వివరాలు బహిరంగ సభలో గ్రామాల వారీగ చదివి వినిపిం చారు.ఈ పనులపై 16000 జరిమాన విదించినట్లు తెలిపారు.ఈ మొత్తంను రికవరి చే యాలని ఆదేశించారు. ఉపాధి అధికారులతో అవినీతి లేకుండ పనులు చేయించాలని వారితో ప్రతిజ్ఞ చేయించారు.అందరు కలిసికట్టుగా సమన్వయంతో పనులు చేయించాలని కోరారు. ఏ.పి.ఓ నాగసులోచన, ఉపాది టెక్నికల్ అసిస్టెం ట్స్,ఫీల్డు అసిస్టెంట్స్, సీనియర్‌మేటీలు పాల్గొన్నారు.

## దివ్యాంగశక్తి పథకం ప్రారంభించిన యువ నాయకులు సిద్ధార్థనాయుడు

**– ఆదోనిలో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం**



**ఆదోనిటౌన్, మార్చి 18, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని కొత్త బస్టాండులో దివ్యాంగుల ఉచిత బస్సు కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆదేశాల మేరకు దివ్యాంగుల ఉచిత బస్సు పథకాన్ని యువ నాయకులు సిద్ధార్థనాయుడు ప్రారంభించారు. బస్టాండు నుంచి ఏరియా ఆసుపత్రి వరకు దివ్యాంగులతో కలిసి కూటమి నాయకులతో కలిసి ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీ ఉంటుందన్నారు. 40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు పథకం వర్తిస్తుందన్నారు. పథకం అమలుకు ఏడాదికి రూ.207 కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ పథకాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వయం సంఘాల ఉత్పత్తులు ప్రశంసనీయము



**నంద్యాల, మార్చి 18,ప్రభాతవార్తప్రతినిధి :** జిల్లాలో స్వయం సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు ప్రశంసనీయమని జిల్లా జాయింట్‌కలెక్టరు కార్తిక్ అన్నారు.స్థానిక జేసి ఫంక్షన్‌హాలు నందు మూడు రోజులగా జరుగుతున్న మేళా కార్యక్రమము జేసి కార్తిక్ బుధవారము సందర్శించారు. ఈసందర్భముగా మహిళలు ఏర్పాటు చేసిన పలు స్టాల్సులను పరిశీలించి ఉత్పత్తులను అమ్మకబము విలువలను అడిగి తెలుసుకున్నారు. ద్రరకశన దారులంతా కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ చాలా బాగా తమ ఉత్పత్తుల గురించి అందరికీ తెలిసిందని వ్యాపారము జరిగిందని తెలియపరచారు.ఈ సందర్భముగా జేసి మాట్లాడుతూ వారికి సలహాలు ఇసూక్త బ్రాండింగ్ ప్యాకింగ్ మరియు మార్కెట్రింగ్ అంశాల్లో ఇంకా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తిదారుల సంఘాలజాయింటై బులిటి గ్రూప్సు అబివృద్ధి చెందాలని మార్కెట్ పరంగా అన్‌లైన్ మార్కెటింగ్ ను కూడా అలవర్చుకోవాలని వారికి సలమాలు సూచనలు అందించారు. ఈ సందర్భముగా ఈ మేళా ఏర్పాట్లు చేసినటు వంటి నాబార్డు వారిని జేసి ప్రశంసిస్తూ నాబార్డు అద్వర్యంలో ఇంత మంచి మేళా ఏర్పాటుచేయటము చాలా అనందదాయకమని పాల్గొన్నటు వంటి ద్రర్శనకులు అందరికి కూడా ఉచిత వసతి భోజనకల్పించి మూడు రోజుల పాటు తమ ఉత్పత్తులను కొనడానాకి అవకాశము కల్పించిందని చెప్పారు. అదే విదముగా ఈ సందర్భముగా ప్రదర్శనలో పాల్గొన్నటు వంటి ల్రతి నిర్వాహకులకి సర్టిపికేట్‌ని అంద చేశారు. ఈకార్యక్రమంలో సిఈఓ రమణయ్య ఇందకి స్వచ్చంద సంస్తల ప్రతినిదులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షలు పకడ్బందిగా నిర్వహించాలి

**కొత్తపల్లి, మార్చి 18, ప్రభాతవార్త:** పది పరీక్షలు పకడ్బందిగా నిర్వహించాలని కొత్తపల్లి తహశీల్దార్ ఉమారాణి అధికారులను సూచించారు. ఆమె బుధవారం మండల పరిధిలో గోకవరం జడ్పీ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో మండల విద్యాధికారి నాగరాజుతో కలిసి తనిఖీచేశారు. తనిఖీల్లో పరీక్షల నిర్వహణ, హాజరుశాతం అధికారలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించి పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం మండల విద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ బుధవారం జరిగిన పది పరీక్షల్లో మండలంలోని ఐదు మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు తెలిపారు.



## మల్లన్న చెంత అంబరాన్నంటుతున్న.. కన్నడిగుల.. సంబరాలు..!

**(మొదటి పేజీ తరువాయి ):** ఆ తరువాత స్వామివారి యాగశాలలో చండీశ్వర పూజ, మండపారధనలు, లోక కల్యాణం కోసం జపానుష్టానాలు రుద్రహోమం నిర్వహించబడ్డాయి.అదే విధంగా అమ్మవారి యాగశాలలో చండీహోమం జరిపించబడ్డాయి.ఉత్సవములో భాగంగా అమ్మవారి విశేషకుంకుమార్చనలు,నవావరణార్చనలు చేయడం జరిగింది.కాగా సాయంత్రం గం.5.30లకు సాయంకాలం పూజలు,జపానుష్టానములు జరిపించబడ్డాయి. **పుష్పాలంకరణతో మురిసిన ప్రభోత్సవం:-** ఉగాది మహోత్సవాలలో భాగంగా సాయంకాలం గం.5.30లకు శ్రీస్వామిఅమ్మవార్ల ప్రభోత్సవం నిర్వహించడం జరిగింది. శ్రీగిరిక్షేత్రంలో మల్లన్న ప్రభోత్సవ పుష్పాలంకరణతో మురిసింది. రథోత్సవంలో రథానికి చేసినట్లుగానే ప్రభోత్సవంలో కూడా ప్రభకు బంతి, చేమంతి, గులాబి,సుగందాలు,కనకంబరాలు,మొదలైన 11 రకాల పుష్పాలతో పుష్పాలంకరణ చేయడం జరిగింది.అశేష జనవాహిణి నడుమ ప్రభోత్సవం కనువిందు చేసింది.భక్తులెల్లరు మాడవీదుల్లో ఊరేగిన శ్రీస్వామిఅమ్మవార్లను కన్నులార దర్శించుకోని పునితులైయ్యారు. **నందివాహనంపై పార్వతి పరమేశ్వరులు:-** ఈ ఉత్సవాలలో భాగంగానే ఈ సాయంకాలం స్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ జరిపిచబడింది.ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను నందివాహన సేవపై వేంచేబు చేయించి విశేషపూజాదికాలు జరిపించబడ్డాయి. గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. నందివాహన దీశులైన స్వామిఅమ్మవార్లను దర్శించడం వలన చేపట్టిన పనులలో విజయం లబిస్తుందని, భోగబాగ్యాలు కలుగుతాయని చెప్పబడుతోంది. **మహా సరస్వతి అలంకారంలో అమ్మవారు:-** ఉగాది ఉత్సవాలలో భాగంగా బుదువారంనాడు శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తికి మహాసరస్వతి స్వరూపంలో అలంకరించడం జరిగింది.చతుర్భుజాలు కలిగి ఉండి వీణ,అక్షమాల పుస్తకాన్ని ధరించిన ఈ దేవిని దర్శించడం వలన విధ్యాప్రాప్తితో పాటు అభీష్టాలు సిద్దిస్తాయని చెప్పబడుతోంది.గ్రామోత్సవంలో కోలాటం,చెక్కభజన,జానపద పగటి వేషాల ప్రదర్శన, తప్పెటచిందు, కర్ణాటక జాంజ్,కర్ణాటక డోలు విన్యాసాలు,జానపదడోలు,నందికోలుసేవ మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. **విరాచార్యుల విన్యాసాలతో కదంతొక్కిన కన్నడిగులు:-** రాత్రి గం.10.00లకు శివదీక్షా శిబిరాల వద్ద కన్నడ భక్తులచే అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వీరాచార సంప్రదాయాన్ని అనుసరించి జరిపే ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రాముఖ్యం ఉంది.అగ్నిగుండ ప్రవేశానికి ముందు వీరాచార విన్యాసాలు జరిగాయి.కర్ణాటకకు చెందిన వీరశైవ భక్తులు వీరభద్రవచనాలను పఠిస్తూ ప్రత్యేక వేషధారణలతో,వివిద వాయిద్యాల నడుమ విన్యాసాలు చేసారు.వీరిని పురవంతులు అని పిలుస్తారు.ఈ కార్యక్రమం వద్ద కట్టుదిట్టమైన భద్రతను దేవస్థానం ఏర్పాటు చేయడం జరిగింది.

## పండగ పూట..పస్తులేనా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రజా సేవలో ఇసుమంతైనా సేవలందించని ప్రజా ప్రతినిధులకు మాత్రం నెలసరి జీతాలు సక్రమంగా అందుతున్నాయి. పారిశుధ్య కార్మికులు కాళ్ళు కడిగి నెత్తిన పోసుకున్న నేతలు వీరిపరిస్థితి అర్థంకాదా అని ప్రతి పౌరుడు ప్రశ్నిస్తున్నాడు. కాంట్రాక్టు, అవుట్ సోర్సి ంగ్ ఉద్యోగులపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం ఇలా ఉంది. ఏపీలో కాంట్రాక్టు ఉద్యోగులకు షాక్లో ఉన్నారు. కుటుంబాలకు తీవ్ర ఇబ్బందులు ఈ నెలలో ఇప్పటికే సగం రోజులు గడిచిపోయాయి. ఇప్పటికే ఉద్యోగుల వివరాలను నమోదు చేయకపోవడంతో వచ్చే నెల జీతాలు డౌటే అంటున్నారు. ఏపీలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ఈ నెల జీతం ఇప్పటికీ అందలేదు. వచ్చే నెల జీతం కూడా అందే పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు. దీంతో సుమారు 50 వేల కుటుంబాలు ఆర్థికంగా సతమతమవుతున్నారని అంటున్నారు. ఈ నెల, వచ్చే నెలలో వరుస పండుగలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితిలో చేతిలో చిల్లిగవ్వ లేకపోవడం, జీతం అందే పరిస్థితి లేకపోవడంతో చిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ఇలాంటి పరిస్థితి ఎదురైందని చెబుతున్నారు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ‘నిధి పోర్టల్ విధానంతో 50 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు నిలిచిపోయాయని అంటున్నారు. ప్రభుత్వ సిబ్బంది జీతాలను ఒకే విధానంలో చెల్లించేందుకు ఈ నూతన విధానం తీసుకువచ్చారు.‘నిధి పోర్టల్‌లో ఉద్యోగుల వివరాలు, బిల్లులు సమర్పిస్తేనే జీతాలు విడుదల అవుతాయి. అయితే చాలా శాఖల అధికారులు కాంట్రాక్టు ఉద్యోగుల పూర్తి వివరాలు, క్యాడర్ స్ట్రెంగ్త్, పోస్టుల సమాచారాన్ని ఇప్పటివరకు నిధి పోర్టల్ లో నమోదు చేయలేదు. దీంతో జీతాల బిల్లులు ట్రెజరీలకు చేరకపోవడం వల్ల ఫిబ్రవరి జీతాలు నిలిచిపోయాయని చెబుతున్నారు. ఈ నెలలో ఇప్పటికే సగం రోజులు గడిచిపోయాయి. ఇప్పటికే ఉద్యోగుల వివరాలను నమోదు చేయకపోవడంతో వచ్చే నెల జీతాలు డౌటే అంటున్నారు. ప్రతినెలా 20 నుంచి 25 మధ్య జీతాల బిల్లులు ఆన్ లైన్ లో ఉంచితే, ఒకటో తేదీకి జీతాలు విడుదల చేస్తారు. అయితే ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన విధానం వల్ల ఉద్యోగుల వివరాలను అప్ లోడ్ చేయడమే పూర్తికాలేదు. ఇక బిల్లులు సబ్ మిట్ చేసే పరిస్థితి ఇప్పట్లో కనిపించడం లేదని అంటున్నారు. దీంతో మార్చినెల జీతం అందే పరిస్థితి ఉండదని, మే నెలలోనే జీతాలు చెల్లించే పరిస్థితి ఉందని అంటున్నారు. దీంతో చిరుద్యోగుల కుటుంబాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఫిబ్రవరి జీతాలు నిలిచిపోవడం, వచ్చేనెల జీతం అందే పరిస్థితి లేకపోవడం ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ నెలలో ఉగాది, రంజాన్, శ్రీరామ నవమి వంటి పండుగలు ఉన్నాయి. దీంతో సాధారణ ఖర్చులకు తోడుగా పండుగ ఖర్చులు అధికంగా చేయాల్సివుంటుంది. అంతేకాకుండా ఇంటి అద్దెలు, ఈఎంఐ చెల్లింపులు ఉద్యోగులను ఒత్తిడికి గురిచేస్తున్నాయి. చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు చేతిలో చిల్లిగవ్వలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. నిధి పోర్టల్ ను తాత్కాలికంగా పక్కన పెట్టి, పాత విధానంలో అయినా తమ జీతాలు చెల్లించాలని వేడుకుంటున్నారు.

## దివ్యాంగులకు ఉగాది కిట్లు పంపిణీ

**నంద్యాల, మార్చి 18, ప్రభాతవార్తప్రతినిధి :** ఉగాది రంజాన్ పండుగను పురస్కరించుకుని దివ్యాంగులకు పండుగకిట్లను అందించినట్లు డాక్టరు రవికృష్ణ చెప్పారు. బుధవారము బాలాజీ కాంప్లెకు నందు గల దివ్యాంగుల కార్యాలయం వద్ద ఐయంఏ రాష్ట్ర మాజీ అద్యక్షులు ,జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాద్యక్షులు డాక్టరు రవికృష్ణ కార్యదర్శి ప్రముఖ అర్థోపెడిక్ వైద్యులు డాక్టరు మహమ్మద్‌రఫీ ల సౌజన్యముతో 30మంది పేద దివ్యాంగులకు పండుగ సరుకల కిట్ల ఐయంఏ రాష్ట్ర కమిటి సభ్యులుడాక్టరు మదుసూదనరెడ్డి కలిసి అందజేశారు. ఈ సందర్భముగా డాక్టరు రవికృష్ణ డాక్టరు మదుసూదనరెడ్డి డాక్టరు మహమ్మద్‌రఫీ లు మాట్లాడుతూ ఐయంఏ నంద్యాల తరుపున దివ్యాంగులకు నిరతంరము సహకారము అందచేస్తున్నామని ఉగాది రంజాన్ పురస్కరించుకుని పేద దివ్యాంగులకు పండుగ సరుకులు అందచేయడము జరిగిందన్నారు. దివ్యాంగులు పండుగ బాగా జరుపుకోవాలని ఈ సరుకులు తోడ్పడుతాని చెప్పారు. దివ్యాంగులకు నంద్యాల వైద్యుల సహకారము భవిషత్తులో కూడా కొనసాగుతుందన్నారు. ప్రజలకు ఉగాది రంజాన శుభాకాంక్షలు తెలిపారుఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షే పంఘం అద్యక్షులు యంపివిరమణయ్య ప్రదాన కార్యిదర్శి రామలింగం లయన్స్ కలబ్ సభ్యులు రామయ్య కళారాదన కార్యవర్గం సభ్యులు శివరామిరెడ్డి దివ్యాంగులు పాల్గొన్నారు.

## కుక్కకాటుకు గైరై అస్వస్థతకు గురైన స్వాములకు పరామర్శ



**పాములపాడు, మార్చి 18, ప్రభాతవార్త:** లింగాల గ్రామం టీడీపీ సీనియర్ నాయకులు స్వాములు గత రెండురోజుల క్రితం కుక్కకాటుకు గురవడంతో తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. స్వాములుకు షుగర్ అధికంగా ఉండడంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చూపించినప్పటికి కోలుకోలేని పరిస్థితి నెమ్మనెమ్మదిగా కోలుకుంటున్నారు. మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు మాంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి స్వాములు ఆరోగ్యపరిస్థితిని తెలుసుకొని సిఎం రిలిఫ్ ఫండ్ కింద ఆర్థికసాయం అందించేందుకు ఎమ్మెల్యే, మాంద్ర శివానందరెడ్డి దృష్టికి తెస్తామని వారికి భరోసా ఇచ్చారు. టీడీపీ సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, శివశంకర్‌స్వామి, సర్పంచ్ బాలమల్లేశ్వర్‌రెడ్డి, ఆంజి తదితరులు పాల్గొన్నారు.

## రామాపురంలో అధ్యాత్మిక వాతావరణం



**అవుకు రూరల్, మార్చి 18, ప్రభాతవార్త:**

పవిత్ర రంజాన్ సందర్భంగా రామాపుర గ్రామంలో అధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర ్భంగా మసీదులో ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లీం సోదరుల ఆహ్వానం మేరకు అవుకు మండల టీడీపీ అధ్యక్షులు ఉగ్రసేనా రెడ్డి మసీదుకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. మతసామరస్యానికి నిదర్శనంగా నిలిచిన ఈకార్యక్రమంలో ఆయన పాల్గొని సోదరభావాన్ని మరింత బలపరిచారు. రంజాన్ పర్వదినం అందరికి శాంతి సౌభాగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పది పరీక్షలకు 689 మంది విద్యార్థులు హాజరు

**చాగలమర్రి, మార్చి 18, ప్రభాతవార్త:** పది పబ్లిక్ పరీక్షలకు 689 మంది విద్యార్థులు హాజరయ్యారు. మండల విద్యాధికారి శేష శయనారెడ్డి తెలిపారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ బాలుర ఉన్నత పాఠశాలలో 260 మందికి గాను 253 మంది, జిల్లా పరిషత్ ఓరియంటల్ బాలికల పాఠశాలలో 221కి 217 మంది, సెయింట్‌యాన్స్ ఉన్నత పాఠశాలలో 225 మంది విద్యార్థులకు గాను 219 మంది హాజరయ్యారు. మొత్తం 706 మంది విద్యార్థులుండగా అందులో 689 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు జరగాయన్నారు.

# జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి..!

**– మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో మార్చి 25న స్థానిక ఎన్టీఆర్ షాధిఖాన నందు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈసందర్భంగా టీడీపీ కార్యాలయం నందు జాబ్ మేళాకు సంబంధించి పోస్టర్లను డిస్ట్రిక్ స్కిల్ డెవలప్‌మెంట్ అఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ అఫీసర్ సుబ్బన్న, స్కిల్ హాబ్ కో ఆర్డినేటర్ మస్తాన్‌వలితో కలిసి మంత్రి ఎన్ఎండి ఫరూక్ పోస్టర్‌లను రిలీజ్ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ, మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగులకు నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 13 కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొంటాయని దాదాపు 920 ఉద్యోగాలు కల్పిస్తున్నాయని నిరుద్యోగులు నిరుత్సాహం చెందాల్సిన అవసరం లేదని ప్రతినెలా జాబ్ మేళాను నిర్వహిస్తామన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాల్లో ఇవ్వాలన్నదే టీడీపీ ఆశయం అన్నారు. ఈఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించేబాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీ కూడ నంద్యాలకు తీసుకువచ్చ జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు.

## క్రీడాకారులను సన్మానించిన డాక్టర్. శంకర్ శర్మ



**కర్నూలు సిటీ, మార్చి 18, ప్రభాతవార్త :** కర్నూలు కు చెందిన ఆరుగురు విద్యార్థులు జాతీయ స్థాయి విలువిద్య పోటీలకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ తెలిపారు. గుంటూరు లో ఈనెల 25 నుంచి 30వ తేదీ వరకు జాతీయ స్థాయి విలువిద్య పోటీలు కొనసాగుతున్నాయి. ఈపోటీలకు కర్నూలు జిల్లా నుంచి ఆరుగురు విద్యార్థులు ఎంపికైనారు. వీరిని డాక్టర్ శంకర్ శర్మ కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలో సన్మానించి జాతీయ స్థాయిలో కర్నూలు కు గుర్తింపు తీసుకుని రావాలని కోరారు. ఈసందర్భంగా విలువిద్య క్రీడ గొప్ప తనాన్ని డాక్టర్. శంకర్ శర్మ వివరించారు. విలువిద్య ప్రాచీనమైన క్రీడ అన్నారు. విద్యార్థులు విలువిద్యలో శిక్షణ తీసుకోవడం వల్ల వారికి ఏకాగ్రత, మనోధైర్యం పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి భూపతి రావు, ఆర్చరీ అసోసియేషన్ సెక్రటరీ నాగరత్నమయ్య, కోచ్ వంశీ కృష్ణ, భరత్ ఎన్. గునిత్ రెడ్డి, క్రీడాకారులు కే.అవంతిక, ఎస్. ఇశాంత్, అద్వైత, బీ. ఆద్యా, వర్షిణి పాల్గొన్నారు.

## అత్యాధునిక టాస్కోప్ పరికరాల పంపిణీ



**కర్నూలు హాస్పిటల్, మార్చ్ 18, ప్రభాతవార్త :** అనస్థీషియా విభాగం నిధులతో కొనుగోలు చేసిన ఐదు అత్యాధునిక టాస్కోఫ్ పరికరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె. వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో విభాగపు వైద్యులకు అందజేశారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రథమ లక్ష్యమని తెలిపారు. అనస్థీషియా విభాగంలో ఈ ఆధునిక టాస్కోప్ పరికరాల వినియోగంతో శస్త్రచికిత్సల సమయంలో ఖచ్చితత్వం మరింత పెరుగుతుందని చెప్పారు. ప్రత్యేకంగా శస్త్రచికిత్సకు ముందు రోగికి స్పృహ తప్పించే సమయంలో గాలి గొట్టం (ఇంట్యూబేషన్) వేయడం కష్టంగా ఉన్న సందర్భాల్లో ఈ టాస్కోప్ పరికరం ఎంతో ఉపయోగకరమని వివరించారు. కెమెరా ద్వారా స్పష్టమైన దృశ్యం లభించడం వల్ల 'డిఫికల్ట్ ఎయిర్‌వే' పరిస్థితుల్లో కూడా ఎటువంటి పొరపాట్లు లేకుండా వేగంగా ప్రక్రియను పూర్తి చేయవచ్చని తెలిపారు. అనస్థీషియా విభాగాధిపతి డా. సుధీర్ కుమార్,డా.రామ్ శివ నాయక్, డా. విశాల పాల్గొన్నారు.

## ఇమామ్, మోజన్లకు 45 కోట్లు విడుదల హర్షణీయం



**ఎమ్మిగనూరు, మార్చి18, ప్రభాతవార్త :** ముస్లింల అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని, ఇమామ్, మోజన్లకు 45 కోట్లు విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని పట్టణ టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి తురేగల్ నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. నజీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఇమాములకు రూ. 5 వేలు, మోజన్లకు రూ.10 వేలు చొప్పున గౌరవవేతనం ఆరు నెలల బకాయిలు ఒకేసారి జమ చేయడం ఎంతో సంతోషకరమన్నారు. ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటివరకు ఇమామ్, మోజన్లకు 180 కోట్లు కూటమి ప్రభుత్వం సహాయం చేసిందని తెలిపారు. మరోపక్క హజ్ యాత్రకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. నిధులు విడుదల చేయడం పట్ల సీఎం చంద్రబాబుకు, స్థానిక ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్ లకు ముస్లింల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు యోగా, ధ్యానం శిక్షణ



**బనగానపల్లె, మార్చి 18, ప్రభాతవార్త:** పట్టణంలోని తెలుగు పేట ఎంపీపీ పాఠశాలలో బుధవారం ఉదయం 8:30 గంటలకు యోగా, ధ్యానం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎన్. ప్రతాప్ ఆధ్వర్యంలో యోగా మాస్టరు తిరుమలయ్య నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు ఎన్. ప్రతాప్ మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సు నుంచే యోగా, ధ్యానం సాధనచేయడం వల్ల శారీరక మరియు మానసిక ఉల్లాసం పెరిగి, దృఢత్వం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. యోగా మాస్టరు తిరుమలయ్య మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే యోగా అలవాటు చేసుకుంటే విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, క్రమశిక్షణ పెరుగుతాయని అన్నారు. దేహదారుఢ్యం పెరగడంతో పాటు విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ఉపాధ్యాయులు ఎస్.జె. బధూ నాయక్, వరలక్ష్మి పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య ఉందంటే సమాచారం ఇవ్వండి..!



**డోన్, మార్చి 18, ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గం లో వేశవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎక్కడైనా నీటి సమస్య ఉందంటే నాకు సమాచారం ఇవ్వాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు అందులో భాగంగా డోన్ మండల పరిధిలోని వెంకట నాయన పల్లి గ్రామంలో మంచినీటి సమస్య ఉందని తెలుసుకొని పండుగను పురస్కరించుకొని ప్రజలు ఇబ్బంది పడకూడదని వాటర్ ట్యాంకర్ ద్వారా ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో వెంకట నాయన పల్లెకు మంచినీటిని ట్యాంకర్ల ద్వారా తరలించి ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా ఏర్పాటు చేసినట్లు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్ తెలిపారు మంచినీళ్ల ట్యాంకర్ల ద్వారా ఈరోజు రేపు మర్నాడు ఉగాది పండగ పురస్కరించుకొని నీటి కొరత ఉన్నందువల్ల ట్యాంకర్ల ద్వారా నీటిని వెంకట నాయునిపల్లె గ్రామంలో ట్యాంకర్ల ద్వారా తోలడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో దేవిశెట్టి కృష్ణ గారు వంకం సుబ్బయ్య వట్టివేళ్ల నాగేశ్వర యాదవ్ చిన్న మా మాధవ తిరుపం గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పేద కుటుంబాలకు తోడ్పాటు అందించాలి



**ప్యాపిలి, మార్చి18, ప్రభాతవార్త :** పేద కుటుంబాలకు తోడ్పాటు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని జామియా మసీదులో బుధవారం ముస్లింల ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే కోట్ల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, దానం, సానుభూతి వంటి గొప్ప విలువలను నేర్పించే పవిత్రమైన కాలమని పేర్కొన్నారు. పేద అవసరమైన కుటుంబాలకు తోడ్పాటు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ముస్లిం సోదరీమణులకు అందించిన తోఫాలు కొంతమేర ఉపశమనం కలిగిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ముస్లిం సోదరులకు కోట్ల స్వయంగా భోజనం వడ్డించారు.మత సామరస్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్న సందేశాన్ని అందించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు..

## కోదండ రామ స్వామి ఆలయం ద్వజ స్తంబం ప్రతిష్ట ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ..



**వెల్దుర్తి, మార్చి 18, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం సూదపల్లె గ్రామంలోని పురాతన కోదండ రామ స్వామి ఆలయం లో నూతన ద్వజ స్తంభం ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శివాలయంలో నవగ్రహ ప్రతిష్ట, మరియు లింగమయ్య కట్ట దగ్గర నాగ ప్రతిష్టల కార్యక్రమాల ఆహ్వాన పత్రికను శివ జీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి మరియు వైద్యం గిడ్డయ్య సాహితీ పురస్కార కమిటీ వైద్యం రామానాయుడు, హరి సింహ నాయుడు, అంజి శెట్టితో కలిసి బుధవారం ఆవిష్కరించారు. శివ జీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి మాట్లాడుతూ వేదపండితులు, పీఠాధిపతుల ఆశీర్వచనంలతో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఈ నెల 25 వతేది బుధవారం శ్రీ కోదండరామ స్వామి ఆలయ ద్వజ ప్రతిష్ట , నవగ్రహ ప్రతిష్ఠ, నాగ ప్రతిష్టలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్క దైవ భక్తులు పాల్గొనాలని వారు కోరారు. ఈ నెల 24 వ తేది పౌరాణిక పద్య నాటకం, సాంస్కృతిక కార్యక్రమాలు 25వతేది వృషభ బండలాగుడు పోటీలు సూదెపల్లె గ్రామ పెద్దలు, దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు వైద్యం రామనాయుడు తెలిపారు.

## పది పరీక్షలకు 13 మంది గైర్హాజరు

**వెలుగోడు,మార్చి 18,ప్రభాతవార్త:** మండలంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షలకు 13 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మండల విద్యాదికారి బ్రహ్మం నాయక్ తెలిపారు. బుధవారం జరిగిన హిందీ పరీక్ష మూడు కేంద్రాలలో 13 గైర్హాజరు అయినట్లు ఆయన తెలిపారు. వెలుగోడు జిల్లా పరిషత్ పాఠశాల సెంటర్లో 257 మందికి గాను ఒకరు, వేల్పనూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 135కు గాను 9 మంది, వెలుగోడు డి పౌల్ పాఠశాలలో 337 మందికి గాను 3 గైర్హాజరు అయ్యారని ఆయన తెలిపారు.

## మహిళా రక్షణ పై అవగాహన



**కర్నూలు హాస్పిటల్, మార్చ్ 18, ప్రభాతవార్త :** జిల్లా శ్రీ మరియు శిశు సంక్షేమశాఖ అధికారిణి పి. విజయ ఆదేశాల మేరకు, మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా 15వ రోజు కార్యక్రమం సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్‌లో నిర్వహించబడింది. మహిళల రక్షణకు సంబంధించిన పోష్ చట్టం, వన్ స్టాప్ సెంటర్ సేవలు మరియు అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలు, వాటి పరిష్కారానికి ప్రభుత్వం అందిస్తున్న సేవల గురించి వివరంగా తెలియజేశారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ హక్కులను వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ పి.ఎఫ్.ఓ. జి. లలితమ్మ, పారా మెడికల్ సిబ్బంది రేష్మా మరియు షాపింగ్ మాల్ మేనేజర్ రాజేష్ పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియెట్ పరీక్షలు

**పగిడ్యాల, మార్చి 18,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ 2025- 26 విద్యాసంవత్సరానికి నిర్వహించిన ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా బుధవారం ముగిశాయనీ ఏపి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి బుధవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఫిబ్రవరి 23వతేదీన ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 18వతేదీన ముగిశాయి. ఏపి మోడల్‌స్కూల్ పరీక్ష కేంద్రంలో లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినీలు ప్రథమసంవత్సరం 72మంది, ద్వితీయ సంవత్సరం 68మంది పరీక్షలు రాశారు. కస్తూర్బాం బాలికల విద్యాలయం విద్యార్థినీలు ప్రథమ సంవత్సరం 29 మంది, ద్వితీయ సంవత్సరం 14 మంది పరీక్షలు రాశారు. ఏపి మోడల్‌స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థినీలు 77 మంది, అయితే ఇద్దరు గైర్హాజరఅయ్యారు. ద్వితీయ సంవత్సరం 75 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాశారు. ఏపి మోడల్ స్కూల్ పరీక్షకేంద్రంలో ప్రథమ సంవత్సరం 184 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరుకావలసివుండగా 177 మంది పరీక్షలురాయగా 5మంది గైర్హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థినీవిద్యార్థులు 155మంది పరీక్షలు రాశారనీ, ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయనీ ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

## ప్రాతకోటలో గోడకూలి బాలుడు మృతి

**: పరమార్శించిన ఎంఎల్ఏ జయసూర్య**



**పగిడ్యాల, మార్చి 18,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట గ్రామానికి చెందిన అరుణ్‌కుమార్ ఆయన కుమారుడు అభి (1) సంవత్సరం బాలుడు బుధవారం సాయంత్రం ఈదురు గాలులకు గోడకూలి మృతి చెందాడు.విపరీతమైన ఈదురు గాలులకు గోడకూలి బాలుడు తీవ్రగాయాలకు గురికావడం తో చికిత్సనిమిత్తం నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి బాలుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. బాలుడు మృతి చెందిన సమాచారం తెలియడంతో ఎంఎల్ఏ గిత్త జయసూర్య ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాలుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. బాలుడి మృతిపై తహశీల్దార్ నివేదిక తయారు చేసిప్రభుత్వానికి పంపవలసిందిగా ఆదేశించారు. ప్రభుత్వం తరుపున ఆకుటుంబానికి అన్నివిధాల అదుకుంటామనీ ఎంఎల్ఏ గిత్త జయసూర్య భరోసా ఇచ్చారు. టిడిపి మండల కన్వీనర్ మహేశ్వరెడ్డి పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థికి నవోదయ సీటు



**బేతంచెర్ల, మార్చి 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామానికిచెందిన సలింద్ర మణిదీప్ అనే విద్యార్థికి నవోదయ సీటు రావడం పట్ల శ్రీవాసవీ విద్యానికేతన్ యాజమాన్యం ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు బుధ వారం హర్షం వ్యక్తం చేశారు. 2025 డిసెంబరులో జరిగిన 6వ తరగతి నవోదయ ప్రవేశపరీక్షలకు హాజరయిన మణిదీప్ 91.25 మార్కులు సాధించడం తో ఉమ్మడి కర్నూలు జిల్లాలో 66వ ర్యాంకు సాధించడం జరిగింది. తండ్రి మదన్‌మోహన్ ఆనందం వ్యక్తంచేశారు.పాఠశాల యజమాన్యం, సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

## శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు మందులు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి18,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నడపబడుతున్న వైద్యశాలకు బుధవారంనాడు తెలంగాణా రాష్ట్రం మూసాపేట్ వాస్తవ్యులు రామరావు, శ్రీశైలంగౌడ్,మరియు కాత్యాని సిమెంట్ శ్రీనివాస్‌గౌడ్,కూన శ్రీనివాస్‌గౌడ్,ఏ.వెంకటేశం,నందీప్‌గౌడ్,మహారాష్ట్రకు చెందిన కిరణ్ పాటిల్ అనుదాతలు సంయుక్తంగా శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు ఉచితంగా పలురకాల మందులను అందజేసారు. దాతలు మాట్లడుతూ ఈ ఔషధాల విలువ సుమారు రూ.6.30,000/–ల వరకు ఉంటుందని తెలిపారు.అదే విధంగా గుండే స్ట్రోక్ సంబందించిన విలువైన రెండు ఇన్జక్స్‌లను కూడా అందజేయడం జరిగింది.అదే విధంగా దేవస్థానం ఆధ్వర్యంలో నడపబడుతున్న అన్నదాన విభాగంకు ఉచితంగా రూ.1,00,000/–ల విలువ గల మంచీనీటి బాటిల్స్‌ను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఉగాది మహోత్సవాలకు తరలివచ్చే భక్తులకు తమ వంతుగా మందులను విరాళంగా అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం సిబ్బంది,అన్నదానం జి.మల్లికార్జున పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్యశిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**పాములపాడు, మార్చి 18, ప్రభాతవార్త:** ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నందికొట్కూరు మారె ్కట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, డైరెక్టర్ మా ంద్ర సురేంద్రనాథ్‌రెడ్డిలు కోరారు. మార్కెట్‌యార్డు కమిటీ మరియు పశుసంవర్ధకశాఖ వారి ఆధ్వర్యంలో మెగా పశువైద్యశిబిరం పాముల పాడు మండలంలోని లింగాల గ్రామంలో సర్పంచ్ బాలమల్లేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం పశువుల అభివృద్ధి కొరకు వివిధ పథకాలపై వివరించారు. అనంతరం రైతులకు నట్టల నివారణ మందులు, లివర్ టానిక్, క్యాషియం టానిక్‌లు పంపిణి చేశారు. పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈకార్యక్రమంలో మారె ్కట్‌యార్డు సెక్రెటరీ రామచంద్రయ్య, పశువైద్యాధికారి డా.భాస్కర్, సిబ్బంది, టీడీపీ నాయకులు అంజి, రైతులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమాన్ని అకస్మిక తనిఖీ



**రుద్రవరం, మార్చి 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రైతున్న మీకోసం కార్యక్రమాన్ని బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఆళ్లగడ్డ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయశేఖర్ అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత రెండురోజుల నుండి రైతన్న మీకోసం వారోత్సవాలు విజయవంతంగా పూర్తిచేస్తున్నామని అందులో భాగంగా బుధవారం రుద్రవరం ఆలమూరులో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని సందర్శించామని తెలిపారు. మండలంలో 11,339 రైతులకు కుటుంబాలకు గాను ఇప్పటి వరకు 1632 రైతు కుటుంబాలను వ్యవసాయ సిబ్బంది సందర్శించినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర–2047 దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వ్యవసాయంలో అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్రప్రభుత్వం ఐదు పంచసూత్రాలను ప్రవేశపెట్టిందని వారు తెలిపారు. రైతులకు మేలుచేసే దిశగా వ్యవసాయశాఖ ఎల్లవేళల కృషిచేస్తుందన్నారు. రైతులు మొక్కజొన్న సాగుచేస్తున్నపుడు డ్రిప్ పద్దతిలో సాగుచేయడం ద్వారా పంట దిగుబడులు పెరగడమే కాకుండా పెట్టుబడి తగ్గుతుందని డ్రిప్ కావాల్సిన రైతులు 90 శాతం సబ్సిడిద్వారా ప్రభుత్వం అందిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి రైతు తప్పనిసరిగా ఏపీఏఐఎంఎస్ 2.0 అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని పంట నమోదు వాతావరణ విషయాలు యంత్రపరికరాలు, డ్రోన్‌సేవలు పలురకాల సేవలను తెలుసుకోవచ్చని వారు తెలిపారు. ప్రతిరైతు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించాలని వారు కోరారు. విస్తరణాధికారి రాజు, విలేజ్ హార్టికల్చర్ శ్రావణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలకు నలుగురు విద్యార్థులు గైర్హాజరు

**పగిడ్యాల, మార్చి 18,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ముచ్చుమర్రి జెడ్పీపాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షా కేంద్రంలో బుధవారం 102 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి వుండగా 101మంది పరీక్షలకు హాజరుకాగా ఒక్కవిద్యార్థిమాత్రమే పరీక్షలకు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సిల్వరాచల్, డిపార్టుమెంటు అధికారి షంషీర్‌ఖాన్ తెలిపారు. మండలం పరిధిలోని లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్.బీఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పరీక్షాకేంద్రంలో 160 మంది పరీక్షలకు హాజరుకావలసి వుండగా 157మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారనీ, చీఫ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, డిపార్టుమెంటు అధికారి అరుణకుమారి తెలిపారు. పగిడ్యాల పరీక్షా కేంద్రంలో 169 మంది విద్యార్థులగాను అందరు కూడాను పరీక్షలకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంటు శ్రీరామచంద్రమూర్తి , డిపార్టుమెంటు అధికారి ఎల్లనాయుడు తెలిపారు.

## నవోదయ కు ఎంపికైన ఆణిముత్యాలు



**పత్తికొండ,మార్చి 18,ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన నవోదయ కు ఇద్దరు అక్క చెల్లెళ్ళు 9.1 ఒకరు 9.0 ఒకరు మార్కులు సాధించి ఆణిముత్యాలుగా నిలిచారు. పత్తికొండ పట్టణానికి చెందిన హోంగార్డు ఎల్లప్ప కుమార్తెలు పట్టణంలోని శ్రీలక్ష్మి పాఠశాలలో చదవుతు పెద్దహుల్తీ గీత 9.1. పెద్దహుల్తీ దీపక 9.0 మార్కులు సాదించినట్లు ఫలితాల్లో రావడంతో వారి ఆనందాలు ఆవదులుదాటాయి. కర్నూలు హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ తన ఇద్దరు కుమార్తెలను ఎంతో కష్టపడి చదివిస్తున్నాడు, అందుకు తగ్గట్టుగా చిన్నారులు కష్టపడి చదువుతు తండ్రికి పేరు తేవడంతో అందరు సంతోషం వ్యక్తం చేస్తు ఇకపై కూడా చిన్నారులు బాగా చదివి ఉన్నత స్తానాలకు చేరుకోవాలని పలువురు అభినందనలు తెలిపారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్ వినియోగించుకోవాలి

**ఆలూరు,మార్చి 18,ప్రభాతవార్త:** 14 సంవత్సరాలు నిండిన బాలికలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వినియోగించుకోవాలని మొలగవల్లి వైద్యాదికారి డాక్టర్.రవి తెలిపారు. బుదవారం మొలగవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వ్యాక్సిన్ వేయించుకోవడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ సోకకుండా నివారించ వచ్చన్నారు. అలాగే లైంగికంగా సంక్రమించే వైరస్ వలన క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. 14 ఏళ్ళు పూర్తి అయిన బాలికలను లక్ష్యంగా చేసుకొని ఈ కార్యక్రమాన్ని ప్రబుత్వం ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎమ్స్ నాగమణి, చంద్రకళ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## శ్రీశైలం పరిసర ప్రాంతంలో భారీగా మద్యం పట్టివేత



**నందికొట్కూరు,మార్చి 18,ప్రబాతవార్త:** శ్రీశైల దేవస్థానం పరిసర ప్రాంతాలలో ఎక్సైజ్‌శాఖ విస్తృతంగా దాడులు నిర్వహించి భారీగా మద్యం పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. బుదవారం నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్‌శాఖ అసిస్టెంట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆధ్వర్యంలో శ్రీశైల దేవస్థానం పరిసర ప్రాంతాలైన కొత్తపేట, మేకలబండ, మాణిక్యమ్మసేల ప్రాంతాల్లో దాడులు నిర్వహించి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 60 మద్యం బాటిళ్ళను స్వాదీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అక్రమ మద్యం తయారీ రావాణా మరియు విక్రయాలపై ఎట్టి పరిస్థితులలో సహించేదిలేదని అదికారులు హెచ్చరించారు. ఎంతటి వారైన చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని, ప్రజలు కూడా సహకరించి మద్యం విక్రయాలపై సమాచారం అందించాలని వారు తెలిపారు. నందికొట్కూరు ఎక్సైజ్‌శాఖ సి.ఐ.రామాంజనేయులు, ఆళ్ళగడ్డ సి.ఐ.విజయ్‌కుమార్, నంద్యాల ఈఎస్‌టిఎఫ్ సి.ఐ.లక్ష్మణ్‌దాస్, కర్నూలు ఎన్ఫోర్స్‌మెంట్ సి.ఐ.కిషోర్ కుమార్, ఎస్సైలు సందీప్, రమేష్, సోమశేఖం, మధుసూధన్‌రెడ్డి, వీరస్వామి పాల్గొన్నారు.

## నందమూరి నగర్‌లో జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం



**నంద్యాల హాస్పటల్,మార్చి 18,ప్రబాతవార్త:** రోజురోజుకు ఎండలు తీవ్రతరం కావడంతో ప్రజల సౌకర్యార్థం పట్టణంలోని నందమూరి నగర్‌లోని మెయిన్ రోడ్డు నందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన నాయకులు చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఎండకు ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చల్లటి నీటితో పాటు మజ్జిగ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జనసేన అభిమానులను పలువురు అభినందించారు. దేను నాయక్, రామసుబ్బయ్య, ఈశ్వర్‌నాయక్, కిరణ్‌నాయక్, బాబునాయక్, నాని నాయక్, ఖలీలుభాష, స్టార్ సొసైటి స్వచ్ఛంధ సంస్థ ప్రతినిది గద్దం సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారులు



**వెలుగోడు,మార్చి 18,ప్రభాతవార్త:** పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీషు మీడియం విద్యార్తులు బుద వారం పాఠశాలలో వేషధారణలతో వారి అహాభావాలను ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ వేషధారణలో మహాత్మగాంధీ, అల్లూరి సీతారామరాజు, ఘాన్సీ లక్ష్మిబాయి, రాజారాంమోహన్‌రాయ్, పండింట్ జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్, సరోజినీనాయుడు, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్‌సింగ్, లాలా లజపతిరాయ్, బాలా గంగాధర్ తిలక్ మొదలగు స్వాతంత్ర సమరయోధులు జాతీయ నాయకుల వేషధారణలతో విద్యార్తులు ఆహాభావాలను ప్రదర్శించారు. డాక్టర్.ఎం.ఎఫ్. ఇమ్మానియేలు మాట్లాడుతు నేటి విద్యార్తులకు మన దేవ స్వాతంత్రం కోసం సమర యోధులు చేసే ధైర్యసాహసాలు నాటి జాతీయ నాయకులు దేవం కోసం చేసిన సేవలు నేటి విద్యార్తులు కూడా గుర్తు పెట్టుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతానికి ఏవో అప్పియా ప్రవాంత, అనిల్, జోషెఫ్ రిచర్డ్ సన్, ఫిరోజ్ ఉపాధ్యాయ బృందం కృషి చేశారని ఆయన తెలిపారు.

## ఘనంగా ముగిసిన అన్నదాత సుఖీభవ కార్యక్రమం



**ఆలూరు,మార్చి 18,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాత సుఖీభవ గురించి రైతులకు వివరించి కరపత్రాలను అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తు అన్నదాతలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆమె తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు అబినంధనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబన్న, నర్సప్ప, కిట్టు, శివ, వీరభద్రుడు, హోటల్ బాలరాజ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ శక్తి పతకం ప్రారంభించిన టిడిపి నాయకులు



**పత్తికొండ,మార్చి 18,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దివ్యాంగ శక్తి పతకాన్ని గ్రంధాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, కర్నూలు ఆర్టీసీ పి.ఓ. రామకృష్ణ, టిడిపి నాయకులు సాంబశివారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కరణం నరేష్ ప్రారంబించారు. బుదవారం స్తానిక ఆర్టీసీ బస్టాండు వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో దివ్యాంగులకు ఉపయోగకరంగా ఉంటుందని, కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం ఇచ్చిన హామీలన్నింటిని దశల వారిగా అమలు చేస్తున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే సామాజిక బాధ్యత కలిగి ఉండాలి



**కర్నూలు విద్య, మార్చి 18, ప్రభాతవార్త:** యువత విద్యార్థి దశ నుండే సామాజిక బాధ్యత కలిగి ఉండాలని రాయలసీమ యూనివర్సిటి వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకటబసవరావు సూచించారు. రాయలసీమ యూనివర్సిటి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు వర్సిటి సమీపంలోని సెయింట్ మేరీస్ జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని ఆయన వర్సిటి రిజిస్ట్రార్ డాక్టర్ బి విజయ్‌కుమార్ నాయుడుతో కలిసి ప్రారంబించారు. ఈకార్యక్రమంలో వేసవికాలంలో ప్రజలకు చల్లదనం కల్పించడమే లక్ష్యంగా విద్యార్థులు చేపట్టిన ఈకార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆచార్య బసవరావు సూచించారు. ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు వి సతీష్‌కుమార్, శివప్రసాద్‌రెడ్డి, కె చిన్నయ్య, విద్యార్థులు ఠాగూర్ నాయక్ భువనేశ్వర్, మనోజ్, సాయి, దినేష్, హరిలు పాల్గొన్నారు.

## రచ్చుమర్రివాసుల సుపారీ హత్య

**– ఆస్తి కోసం తండ్రిని హత్య చేయించిన తనయులు**

**– నిందితులను అదుపులోకి తీసుకున్న కర్ణాటక పోలీసులు**

**మంత్రాలయం, మార్చి 18, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన వ్యక్తులు కర్ణాటకలో సుపారీ హత్య చేసినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ హత్య వారం రోజుల క్రితం జరిగినట్లు తెలిసింది. సమాచారం తెలుసుకున్న కర్ణాటక పోలీసులు రెండు రోజుల క్రితం నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వివరాల మేరకు... రచ్చుమర్రి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు పొట్టకూటి కోసం కర్ణాటక ప్రాంతానికి వలస వెళ్లారు. అయితే వారు పనిచేస్తున్న యజమానికి ఇద్దరు భార్యలు ఉన్నారు. ఒక భార్యకు ముగ్గురు కుమారులు ఉండగా, రెండో భార్యకు ఒక కుమారుడు ఉన్నాడు. అయితే వీరికి ఆస్తి పంపకాల విషయంలో గొడవలు ఉన్నట్లు తెలిసింది. తండ్రి మాకు ఆస్తిలో అన్యాయం చేస్తున్నాడని కుమారులు తండ్రిని చంపాలనుకున్నారు. ఇందులో భాగంగా తమ దగ్గరే పనిచేస్తున్న రచ్చుమర్రి వ్యక్తులతో హత్య చేయడానికి సుపారీ మాట్లాడుకున్నారు. ఈ వ్యక్తులు సుపారీ తీసుకుని హత్య చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరు నిందితులను తిరుపతిలో పట్టుకోగా, మిగిలిన ఇద్దరిని రచ్చుమర్రి గ్రామంలో అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

04 page 19_04 page 19.qxd 18-03-2026 PM 11:06 Page 1



# దివ్యాంగుల సంక్షేమం కోసం.. ప్రభుత్వం కట్టుబడి ఉంది

: దివ్యాంగు ఉచిత బస్సు ప్రయాణమును ప్రారంబించిన మంత్రి

**నంద్యాల, మార్చి 18,ప్రభాతవార్తప్రతినిది :** దివ్యాంగులు సమాజములో అత్మగౌరవంతో సమాన అవకాశాలతో జీదవించాలని ఉద్దేశ్యంతో ఎపి ప్రభుత్వం ప్రతిష్టాత్మాకముగా చేపట్టిన ఇంద్రధనస్సు కార్యక్రమంలో బాగంగా దివ్యాంగ శక్తి (ఉ,ఇత బస్సు ప్రయాణం సౌకర్యము) అనే పథకాన్ని రాష్ట్ర మంత్రి యన్‌యండిఫరూక్ లాంచనముగా ప్రారంబించారు. బుదవారము స్థానికఅర్టిసి బస్టాండు ప్రసాంగనములో దివ్యంగశక్తి పథథకాన్నిఇ రాష్ట్ర న్యాయ ముస్లీంమైనార్టి సంక్షేమ శాకమంత్రి యన్‌యంపి ఫరూక్ జేపి కార్తిక్‌తో కలిసి ప్రారంబించారు. ఈకార్యక్రమంలో అర్‌యం రజియా సుల్తానా కమీషనరు బండిశేషన్న ఎనీటిసంఘాల చైర్మనన ఇలియాబాష, దివ్యాంగులు సంఘ సంక్షేమ సంఘం గౌరవాద్యక్షులు డాక్టరు రవిక్రిస్‌నలు పాల్గొన్నారు. ఈసందర్బముగా మంత్రి మాట్లాడు తూరాష్ట్రవ్యాప్తంగా అర్టిసి బమస్సుల్లో 100శాతము



ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడము ద్వారా వారిపై అర్థిక బారాన్ని తగ్గించడమే కాకుండా వారు స్వేచ్చగా తిరగేలా ప్రభుత్వం భరోసా ఇస్తోందని తెలిపారు. ఈ పథకము ద్వారా దివ్యాంగులు విద్య ఉపాది మరియు అరోగ్య అవసరాలకోసం ఎక్కడికైనా సులభముగా వెళ్లవచ్చు అని ఇది వారి జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తుందని అన్నారు. ఏ ఒక్క పౌరుడు వివక్షకు గురి కాకుండదనే లక్షయయంతో అబివృద్ది ఫలాలు అందరికి అందాలన్నా ముఖ్యమంత్రి సంకల్పానికి ఈ కార్యక్రమమే నిదర్శణమని చెప్పారు. జేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల శ్రేయస్సు కోసం దివ్యాంగ శక్తి అనే పథకాన్ని ప్రారంబించడము జరిగిందన్నారు. ఈ పథకము ద్వారా డిబ్ల్యుడి చట్టంలోని 21వైల్యాలు ఉన్న దివ్యాంగు సిటి బస్సుల్లో పల్లెవెలుగు, అల్ట్రాపల్లె వెలుగు మెట్రో ఎక్స్ప్రెస్ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితముగా అర్టిసి బస్సుల్లో ప్రయాణము చేసే అవకావాము ఉంటుందన్నారు. అదే విదముగా దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి టికెట్టు ధర మొత్తంలో 50శాతము మినమాయింపు ఇచ్చే అవకావము ఉంటుందన్నారు. అవతేకాకుండా ప్రిమియం ఏసి డీలక్సు బస్సుల్లో ప్రయానిస్తే దివ్యాంగులకు కూడా 50శాతము టికెట్లు రుసుములో మినమాయించే అవకాశము ఉందన్నారు. అనంతరము మంత్రి ఫరూక్, జేసిలో దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయానించి వారితో పాటు సమబంది బోజనము చేశారు.

# పేద ముస్లింలకు.. రంజాన్ తోఫా పంపిణీ

: ప్రతి కుటుంబానికి..1000 విలువైన తోఫా

: దాతలను అభినందించిన జిల్లా కలెక్టర్

**కర్నూలు, మార్చి 18, ప్రభాతవార్త :** పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ముస్లిం మైనారిటీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లు అందజేశారు. ప్రతి లబ్ధిదారునికి ..600 విలువైన బియ్యం, కిరాణా సరుకులు ఇవ్వడంతో పాటు, పండుగ ఖర్చుల కోసం ..400 నగదు అందించారు. ఈ విధంగా మొత్తం ..1000 విలువైన తోఫాను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ, పేదలను ఆదుకోవడం పుణ్యకార్యమని, సమాజంలో సేవా భావం పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలను అభినందించారు. కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ అధికారి సబిహ పర్వీన్, ముస్లిం మైనారిటీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ముక్తియార్ బాషా, రియాజ్ బాషా, జాకిర్ హుస్సేన్, షఫీ అహ్మద్, సహారా భాను, జమిల్ ఉద్దీన్, సఫియుల్లా బైగ్, అబ్దుల్ కాలిక్, ఇంతియాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు టౌన్,మార్చి 18 ప్రభాతవార్త;** రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందించే ఇంద్రధనస్సు కార్యక్రమములో భాగంగా దివ్యంగాశక్తి అనే కీలక పథకాన్ని బుధవారం ఎమ్మిగనూరు ఏపీఎస్ ఆర్టీసీ బస్ స్టాండ్‌లో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టితో "ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా"దివ్యాంగ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. 40 శాతం కంటే ఎక్కువ వికలాంగత కలిగిన శిజూదీ పాస్ హోల్డర్లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు.పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి సేవల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, వారితో ముచ్చటిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పెన్షన్ల పెంపు వంటి అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ మిన్నప్ప ,మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లయ్య ,టీడీపీ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల చంద్రశేఖర్ , ఎమ్మిగనూరు దివ్యాంగులు, మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

– టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి

– దివ్యాంగులకు ఉచిత బస్సు పథకం ప్రారంభం



**మంత్రాలయం, మార్చి 18, ప్రభాతవార్త;** రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. బుధవారం దివ్యాంగుల ఉచిత బస్సు ప్రయాణాన్ని నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 శతం వికలాంగులుగా ఉంటే బస్సుల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. దివ్యాంగశక్తి ద్వారా ప్రభుత్వం ఏటా రూ.207 కోట్లను చెల్లిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లను అందిస్తామన్నారు. కావునా ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి లక్ష్మన్న, బీజేపీ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, టీడీపీ నాయకులు పల్లెపాడు రామిరెడ్డి, సురేష్‌నాయుడు, మంత్రాలయం పట్టణాధ్యక్షులు వరదరాజు, అశోక్‌రెడ్డి, చావడి వెంకటేష్, వగరూరు పవన్, సీఐ రామాంజులు, ఆర్‌టీసీ అధికారులు భాస్కర్, బాలాంజినేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

– నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్



**కర్నూలు మున్సిపల్, మార్చి 18, ప్రభాతవార్తః** కర్నూలు నగర ప్రజలకు నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పరాభవ నామ సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ చేదు అనుబంధనాలను మరిచిపోతు ఆత్మీయ అనుబంధనాలను పెంచుకుంటూ జీవించాలని తెలియజేసే పండుగ ఉగాది అన్నారు.

## అకాల వర్షం ఆపార నష్టం

**పాములపాడు, మార్చి 18, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలో చెలిమిల్ల, ఇస్కాల, లింగాల గ్రామాల్లో బుధవారం సాయంత్రం కురిసిన అకాలవర్షానికి మహీంద్ర జొన్న పంట, మొక్కజొన్న పంట నేలవాలి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. భీభత్సమైన గాలివాన రావడంతో మహీంద్రజొన్న పంట 200 ఎకరాల వరకు పూర్తిగా నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర నష్టపోవడంతో అవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటచేతికి వచ్చే సమయంలో నేలమట్టం కావడంపై రైతులు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యం

: మంత్రి టి.జి. భరత్

**కర్నూలు, హాస్పిటల్ మార్చి 18 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమలు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు. బుధవారం కర్నూలు మండలం జోహారపురం గ్రామంలోని డంపింగ్ యార్డులో చెత్త తొలగింపు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరితో కలిసి ప్రారంభించారు. ఆధునిక యంత్రాలతో శుభ్రత పనులను వేగవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ... జోహారపురం డంపింగ్ యార్డులో ఉన్న చెత్తలో 50 నుండి 60 శాతం వరకు ఇప్పటికే తొలగించామని, మిగిలిన లక్ష మెట్రిక్ టన్నుల చెత్తను రెండు నెలల్లో పూర్తిగా తొలగించనున్నట్లు చెప్పారు. ఈ 19 ఎకరాల



భూమి అత్యంత విలువైనదిగా ఉండి దాదాపు రూ.1000 కోట్ల విలువ కలిగి ఉందని తెలిపారు. పురపాలక శాఖ మంత్రి నారాయణ సహకారంతో రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు వేగవంతం చేసినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ... డంపింగ్ యార్డును పూర్తిగా శుభ్రపరచి పరిసరాలను పరిశుభ్రంగా మార్చుతామని తెలిపారు. అనంతరం ఈ భూమిని మున్సిపల్ అవసరాలకు వినియోగించడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కల పెంపకం చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతో.. సమాజ అభివృద్ధి సాధ్యం



**శ్రీశైలం ప్రాజెక్టు మార్చి 18, ప్రభాతవార్త** మహిళా సాధికారతతో సమాజ అభివృద్ధి సాధ్యమని జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు విజయ రహత్కర్ అన్నారు. బుధవారం శ్రీశైలంలోని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయం లోని మీటింగ్ హాల్ నందు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన సమాజ పురోగతిని మహిళల అభివృద్ధితోనే అంచనా వేయాల నీ అనే సూక్తిని ప్రస్తావిస్తూ, మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా 550 జిల్లాల్లో "మహిళా జనసునాప్తి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు జిల్లాల్లో విజయవంతంగా నిర్వహించామన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన నంద్యాల జిల్లా పరిపాలన, ఆర్థిక మరియు సామాజిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. 2025 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు 20.27 కోట్లకు పైగా డిజిటల్ లావాదేవీలు నమోదై, వాటి విలువ రు.1.09 లక్షల కోట్లకు చేరినట్లు తెలిపారు. శ్రీశైలం దేవస్థానం వద్ద ఉగాది సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం వారి ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని తెలిపారు.మహిళలపై నేరాల్లో 4.4 శాతం తగ్గుదల నమోదవడం సానుకూల పరిణామమని తెలిపారు."శక్తి టీమ్స్, "స్త్రీ శక్తి పథకాలు ద్వారా మహిళలకు భద్రత, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా కోట్లాది ప్రయాణాలను సులభతరం చేసినట్లు పేర్కొన్నారు. ఆంగన్‌వాడీ, ఆరోగ్య, స్వయం సహాయక సంఘాల ప్రోత్సాహం, బాల్య వివాహాలు,మహిళా సాధికారత, భద్రత, సంక్షేమం అంశాల్లో సమగ్ర చర్యల ద్వారా నంద్యాల జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దవచ్చని అధ్యక్షురాలు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి విడిపోయి నంద్యాల జిల్లా ఏర్పడిందని కలెక్టర్ వివరించారు. ఈ జిల్లాలో ఒక పార్లమెంటరీ నియోజకవర్గం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నట్లు తెలిపారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎంఎల్ఏ

**పగిడ్యాల, మార్చి 18,ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమనీ ఎంఎల్ఏ గిత్త జయసూర్య అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండల కేంద్రమైన పగిడ్యాలలో బుధవారం సాయంత్రం రైతన్నా - మీకోసం , పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ 3వ విడత నిదుల విడుదల సందర్భంగా ఎంఎల్ఏ గిత్త జయసూర్య రైతుల ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సదర్బంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలవడానికి కేంద్ర ప్రభుత్వం రూ. 6000లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.14000లు కలిసి పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో నిదులను రూ. 20000లు జమచేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమమే దేశాభివృద్ధికి బాటలు వేస్తుందనీ, రైతులు ఆర్థికంగా పరిపుష్టిగావుంటేనే అర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. 2025-26 సంవత్సరానికిగాను రాష్ట్రవ్యాప్తంగా రూ. 8985 కోట్లరూపాయలు సుమారు 45 లక్షల మంది రైతులకు 3వ విడత అదించడం జరుగుతుందన్నారు. నందికొట్కూరు నియోజకవర్గానికి 3వ విడతలో అన్నదాత సుఖీభవ 36734 మంది రైతులకు రూ. 21.45 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. రైతన్నా మీ కోసం ద్వారా కూటమి ప్రభుత్వం పంచసూత్రాలతో రైతులకు ఉపయోగపడేలా ముందుకెళ్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తూసంక్షేమాన్ని అందిస్తూ సిఎం చంద్రబాబు అహర్నిశలు కృషిచేస్తున్నారనీ ఎంఎల్ఏ గిత్త జయసూర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఏడిఏ యం.గిరీష్, తశీల్దార్ శివరాముడు, ఎంపిడిఓ శ్రీమతి



సుమిత్రమ్మ, నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మెన్ వీరం ప్రసాదరెడ్డి, నందికొట్కూరు టీడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ మహేశ్వరెడ్డి, సింగిల్‌విండో ప్రసిడెంటు బొగ్గుల దామోదరరెడ్డి, ఏఈఓలు రమేష్, సాయి, విఏఓలు పునీత్, రాజేంద్ర ప్రసాద్, టిడిపి నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, విజయ్‌చౌదరి, ఆర్టీసి బాబు, బోయ నాగేంద్ర, బోయ వెంకటేశ్వర్లు, బోయ నాయుడు, ఎల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమ, సుపరిపాలన అందించిన పాలక సంస్థ కార్పొరేటర్లు

**కర్నూలు అర్బన్ మార్చి 18 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని ర్నాభూపాల్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ, సుపరిపాలన అందించిన కర్నూలు నగర పాలక సంస్థ కార్పొరేషన్ కార్పొరేటర్లను కాటసాని రామభూపాల్ రెడ్డి అభినందించారు.నిన్నటి రోజుతో కర్నూలు నగర పాలక సంస్థ కార్పొరేషన్ కార్పొరేటర్లకు పదవి కాలం ముగియడంతో అందరికి శాలువ కప్పి, పూల దండ వేసి సన్మానించిన కాటసాని రామభూపాల్ రెడ్డి, ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒత్తిడిలకు లొంగకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనీ అంటుకొని ప్రజలకు అందించాల్సిన సేవలను అందించారని కాటసాని తెలిపారు.అంతే కాకుండా పదవులతో పనిలేకుండా ఎప్పటిలాగే పార్టీ బలోపేతానికి మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని



వారికి సూచించారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని దక్కించేందుకు అనేక ప్రయత్నాలు చేసిన పార్టీ కోసం కార్పొరేటర్లు ఐక్యతతో కూటమి కుట్రలను తిప్పి కొట్టారని కార్పొరేటర్లను అభినందించారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలతో ప్రతి ఒక్క కార్పొరేటర్ రానున్న ఎన్నికల్లో మరింత పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి హామీని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు : ఎంఎల్ఏ

**నందికొట్కూరు,మార్చి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని నియోజకవర్గం శాసన సభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దివ్యాంగ శక్తి పథకాన్ని ఆర్టీసీ బస్టాండులో విభిన్న ప్రతిభావంతులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు దివ్యాంగులు ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా గతంలో 50శాతం టికెట్టు తీసుకొని ప్రయాణించే దివ్యాంగులు ఇక నుండి ఎలాంటి డబ్బు చెల్లించకుండా దివ్యాంగ శక్తి పతకం ద్వారా ఉచితంగా ప్రయాణించ వచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ఒక్కరి కష్టాలు చూసి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు అమలు చేసే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ప్రతి ఒక్కరు ఆశీర్వాదించి కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ అబ్దుల్ ఖాదర్, మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యాక్షురాలు ప్రసన్నలక్ష్మి, టిడిపి పట్టణ అధ్యక్షురాలు మీనాక్షిదేవి, కూటమి నాయకులు, ఆర్టీసీ సిబ్బంది, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం అమోఘం



**డోన్ మార్చి 18 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆగస్టు 15 తేదీన మహిళలకు శ్రీ శక్తి అనే స్కీం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం అదే తరహాలోనే బుధవారం దివ్యాంగశక్తి ప్రోగ్రాం ఇనాగరేషన్ చేసి దివ్యాంగులు కూడా బస్సులో ఫ్రీగా ప్రయాణించడం కొరకు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు డోన్ డిపో నందు ఆర్టీసీ డిఎం ఎం.వి చలపతి అధ్యక్షతన ఎమ్మెల్యే కోట్ల బస్సుకు పూజ చేసి జెండా ఊపి ప్రారంభించారు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోరే సీనియర్ ముఖ్యమంత్రులు ఒకరిగా నిలిచారని అదేవిధంగా ముఖ్యమంత్రి చెప్పిన మాటకి కట్టుబడి ఉండి సూపర్ సిక్స్ పథకాల్లో ప్రతి ఒక్కటి నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు రాష్ట్రంలో ఉన్నటువంటి దివ్యాంగులు కూడా ముఖ్యమంత్రికి ఎంతో రుణపడి ఉంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వై నాగేశ్వరరావు యాదవ్ మాజీ ఎంపీపీ శేషు పని గౌడు కోట్రికే పని రాజు పట్టణ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటనపల్లె శ్రీనివాస్ యాదవ్ గుండాల జయరాముడు టి ఆర్ నగర్ ఆంజనేయ గౌడ్ మిద్దెపల్లి గోవిందు బిజెపి సందు రమణ అన్వర్ భాష సి నాగేశ్వరరావు ఆర్టీసీ కార్మికులు రంగారెడ్డి వడ్డే చంద్ర తో పాటు మరో కొంతమంది పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ సొంత ఊరికి సేవ చేయాలి: మంత్రి టీజీ భరత్



**కర్నూలు, హాస్పిటల్ మార్చి 18 ప్రభాతవార్త:** సొంత ఊరికి సేవ చేయాలన్న తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని బుధవారపేట రోడ్డులో ఎం.ఎస్ ఫంక్షన్ హాల్‌లో రాయలసీమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లు, మహిళలకు ఉగాది, రంజాన్ సందర్భంగా రేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.10 వేల, రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించగా, 350 మందికి రేషన్ కిట్లు పంపిణీ చేశారు. గత పది సంవత్సరాలుగా రాయలసీమ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మంత్రి తెలిపారు. అమెరికాలో ఉంటూ కర్నూలు ప్రజలకు సేవ చేస్తున్న ఫహాద్‌ను ప్రశంసిస్తూ, ఆయనను ఆదర్శంగా తీసుకుని మరికొందరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విదేశాల్లో స్థిరపడిన ప్రతి ఒక్కరూ తమ సొంత ప్రాంతానికి తోడ్పాటు అందించాలని మంత్రి సూచించారు. కర్నూలులో మసీదుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమిటీలు సమర్థంగా పనిచేస్తే అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని, ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఉపవాస దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**చాగలమర్రి, మార్చి 18, ప్రభాతవార్త ః** స్థానిక పట్టణంలోని టీడీపీ మైనార్టీ నాయకులు కొలిమి ఉశేన్ వలి ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే భూమా అఖీలప్రియ దంపతులు పాల్గొన్నారు. కొలిమి వుశేన్‌వలి ఉపవాస దీక్ష విరమింపజేసి నమాజ్‌లో పాల్గొని ఇఫ్తార్ విందును వడ్డించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, భార్గవ్‌రాంలకు గజమాలతో నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మతపెద్ద అబ్దుల్ మజీద్ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని మాతాంతరం ఎంతో కఠోరమైన ఉపవాస దీక్షలు ఉండి వారి భక్తిని చాటుకుంటారన్నారు. ఈ ఉపవాస దీక్షలను విరమింపజేసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో ఆనందదాయకన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, బిసిసెల్‌స్పోక్‌పర్సన్ చల్లా నాగరాజుయాదవ్, ఎంపిటిసి జట్టి నాగరాజు, రాజేంద్ర, కొలిమి సోను, పట్టణ అధ్యక్షులు మౌలాలి, కార్యదర్శి అనిల్, ముల్లా అజీం, కరిముల్లా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

